BHARATH SAMACHAR DIGITAL

24, నవంబర్ 2026, మంగళవారం భారత్ సమాచార్

హుస్నాబాద్‌లో ఘనంగా ఏనె మల్లన్న స్వామి కళ్యాణోత్సవం





భారత్ సమాచార్, సిద్దిపేట జిల్లా: కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణంలో ఏనె మల్లన్న స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేకల చంద్రశేఖర్ యాదవ్ అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా మల్లన్న స్వామి కళ్యాణ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్తీక మాసం పవిత్రతను ప్రతిబింబించేలా ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, తమ కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. స్వామివారి ఆశీస్సులు అందుకోవడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



మేకల చంద్రశేఖర్ యాదవ్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవం భక్తుల రాకతో సందడిగా మారింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ వేడుకల్లో యాదవ, కురుమ

సంఘాల నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar